# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 3, డిసెంబరు, 2014

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైనది, తెలంగాణ ప్రజలకు అత్యంత ఆవశ్యకమైనది అయిన వాటర్ గ్రిడ్ పనులను అత్యంత జాగ్రత్తగా, ప్రణాళికా బద్దంగా, శాస్త్రీయ అవగాహన, భౌగోళిక పరిస్థితుల ఆధారంగా చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ గ్రిడ్ పనులపై ముఖ్యమంత్రి బుధవారం సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. పంచాయతిరాజ్ శాఖ మంత్రి కెటి.రామారావు, అధికారులు రేమాండ్ పీటర్, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాల వారిగా మ్యాపులు తెప్పించుకుని ఆయా ప్రాంతాలలో ఉన్న నీటి వనరులు, గుట్టలు, ఇతర ఎత్తైన ప్రాంతాలను పరిశీలించారు. కృష్ణా, గోదావరి, ఇతర నదుల నీటిని గ్రామాలకు తరలించేందుకు లిప్టు కమ్ గ్రావిటీ ద్వారా వాటర్ గ్రిడ్ పైపులైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నందున మండలాల వారిగా కాంటూర్లను గుర్తించే కార్యక్రమం సిఎం నిర్వహించారు. కాంటూర్ల వివరాలను తెలుపుతూ ఓ పుస్తకం ముద్రించాలని, అది ఆర్.డబుల్యు. ఎస్. అధికారులందరికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంటేక్ వెల్ నిర్మాణానికి చాలా సమయం పడుతుంది కాబట్టి వెంటనే ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. ఎన్ని ఇంటేక్ వెల్స్ కావాలి? ఎన్ని మోటార్లు కావాలి? అనే విషయంలో అంచనాలు రూపొందించుకోవాలని చెప్పారు. అనుకోని అవాంతరాలు ఎదురైనా నీటిని తోడేందుకు ఇబ్బంది రాకుండా అదనపు మోటార్లు కూడా ఇంటేక్ వెల్ వద్ద సిద్దంగా పెట్టుకోవాలన్నారు. మూడు లోపు మోటార్లు అవసరమైన చోట ఒక మోటరు, ఆరు మోటర్ల వరకు అవసరుమైన చోట రెండు, ఆరు కన్నా ఎక్కువ మోటర్లు అవసరమైనచోట మూడు మోటర్లు అదనంగా సమకూర్చుకోవాలని సూచించారు. మొత్తం ఎన్ని మోటర్లు అవసరమవుతాయో అంచనా వేసి వాటిని సమకూర్చుకోవడం కోసం టెండర్ల ప్రక్రియ

నిర్వహించడం లాంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయాలని, ఎన్ని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు కావాలి? వాటిని నిర్మించడానికి ఎంత సమయం పడుతుంది? అనే అంశాలను అధ్యయనం చేసి కార్య రంగంలోకి దూకాలన్నారు. ట్రంక్, డిస్ట్రిబ్యూటరీ పైపులైన్లు కూడా పెద్ద ఎత్తున నిర్మించాల్సి ఉన్నందున ఈ విషయంలో కూడా అధికారులు వేగంగా స్పందించాలన్నారు. ఎన్ని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించాలనే విషయంలో కూడా అవగాహనకు రావాలని, ఎంత సమయంలోగా వాటిని నిర్మిస్తారో ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం